క్లుప్తంగా...

పనుల పరిశీలన

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ జోనల్ పరిధిలో హబ్సిగూడ నుంచి మూసీ బ్రిడ్జి వరకు, నాగోలు నుంచి ఎల్‌బీనగర్ వరకు జరుగుతున్న మోడల్ కారిడర్ పనులను మంగళవారం జోనల్ కమిషనర్ పంకజతో కలిసి మున్సిపల్ అడ్మిస్ట్రేషన్, అర్బన్ డవలప్‌మెంట్ ముఖ్య కార్యదర్శి అరవింద్‌కుమార్ పరిశీలించారు. మోడల్ కారిడర్ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్‌రెడ్డి, ఎస్ఈ అశోక్‌రెడ్డి

పనుల్లో నాణ్యత పాటించాలి


పనులను పరిశీలిస్తున్న పవన్‌కుమార్

నాగోలు: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. మంగళవారం న్యూనాగోలు కాలనీ, స్నేహపురికాలనీలో నూతనంగా నిర్మితమైన సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ ఏఈ మాతృనాయక్‌తో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో న్యూ నాగోలు కాలనీ అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి, సత్యనారాయణ, నాయకులు రామకృష్ణ, కొత్త తిరుమల్, గట్టు మహేష్ పాల్గొన్నారు.

కొత్తపేటను శుభ్రంగా ఉంచాలి

కొత్తపేట డివిజన్‌ను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలని జీహెచ్ఎంసీ ఆటో సిబ్బందికి, సూపర్‌వైజర్లకు కొత్తపేట కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ మంగళవారం సీటీఓలో కాలనీలో స్వచ్ఛ ఆటోల సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు బుచ్చయ్య, జవాన్ లక్ష్మయ్య, చిరంజీవి, ప్రేమ్, శివ, నాయకులు గట్టు మహేష్, ఆటో సిబ్బంది పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నాగోలు: వీధి కుక్కల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్, జీహెచ్ఎంసీ సరూర్‌నగర్ సర్కిల్ డీసీ కృష్ణయ్య అన్నారు. మంగళవారం కొత్తపేట డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో కుక్కకాటు నివారణపై అవగాహన కల్పించారు. వీధి కుక్కలను ఎక్కువగా దగ్గరకు రానివద్దని కాలనీల్లో ఎక్కువగా కుక్కలు ఉంటే 040–21111111 ఈ నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ నీలిమ జంతు వైద్యాధికారి రామకృష్ణ, నాయకులు కొత్త తిరుమల్, గట్టు మహేష్, ప్రేమ్, శరణ్ పాల్గొన్నారు.

నాగోలు ప్రభుత్వ పాఠశాలల్లో..

నాగోలు ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం కుక్కల బెడదపై అవగాహన కల్పించారు. హయత్‌నగర్ సర్కిల్ డీసీ మారుతి దివాకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల నుంచి వచ్చే పోయే సమయంలో వీధికుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. గుంపులుగా కుక్కలు కన్పిస్తే వెంటనే సంబంధిత సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. పశువైద్యాధికారి యాదగిరిరావు, ప్రాజెక్టు అధికారి బలరామ్‌రావు పాల్గొన్నారు.

హస్తినాపురం: డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో వీధి కుక్కల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని నందనవనం కాలనీలో శానిటేషన్ డీఈ వెంకటేశంతో కలిసి మంగళవారం ప్రజలకు వీధి కుక్కలపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గణేశ్, నల్ల నాగిరెడ్డి, ఆదిలక్ష్మీ, అరుణ్‌కుమార్, సి.అనిత, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, చందునాయక్, కంచివిష్ణు, గోపి మధు, శ్రీనివాస్, మహేందర్ ఉన్నారు.

'ప్రీతి మృతికి ప్రభుత్వానిదే బాధ్యత'

మన్సూరాబాద్: మెడికో ప్రీతి ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎల్‌బీనగర్‌లోని అంబేడ్కర్, బీజేఆర్ విగ్రహాల వద్ద మంగళవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాస్కర్‌యాదవ్, సత్యనారాయణ, రామకృష్ణారెడ్డి, మల్లారపు శ్రీనివాస్, ఎర్రంబెల్లి సతీష్ రెడ్డి, గాంధీనాయక్, రాజేశ్వరీ పాల్గొన్నారు.


కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


వనస్థలిపురం: శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో విద్యార్థులు చేపట్టిన సైన్స్ ఫెయిర్‌ను ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, డీన్ సృజన్, ఏఓ మల్లేష్‌లతో కలిసి తిలకిస్తున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి


సైదాబాద్: చంపాపేటలోని శ్రీత్రివేణి పాఠశాల విద్యార్థులు చేపట్టిన వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న పాఠశాల డైరెక్టర్ కె.గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు

ఘనంగా నేషనల్ సైన్స్ డే

సర్ సీవీ రామన్ 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్న రోజును పురస్కరించుకుని వేడుకలు

భారతీయ భౌతిక శాస్త్రవేత్త, భారత రత్న, నోబెల్ పురస్కార గ్రహీత సర్ సీవీ రామన్ 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్న రోజును పురస్కరించుకుని ఎల్బీనగర్, మలక్‌పేట జోన్ల పరిధిలో జాతీయ సైన్స్ దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ డివిజన్ల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సైన్స్‌కు సంబంధించిన వివిధ కార్యక్రమాలు, సైన్స్ ఫెయిర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, వక్తలు సైన్స్ యొక్క అవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఇందులో భాగంగా పలు విద్యా సంస్థలు విద్యార్థులు చేపట్టిన సైన్స్ ప్రయోగాలు, ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. – ఎల్బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


సైదాబాద్‌లోని మాతృశ్రీ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సైన్స్‌పై ఎగ్జిబిషన్, పోస్టర్ అండ్ ఓరల్ ప్రజెంటేషన్ నిర్వహిస్తున్న విద్యార్థులు



మలక్‌పేట: ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీ 'వై' జంక్షన్‌లో గల శ్రీచైతన్య స్కూల్‌లో సైన్స్ ఫెయిర్‌ను ప్రిన్సిపాల్ భువనేశ్వరి, ఏజీఎం సతీష్, జెడ్ఈ డీన్ ప్రవీణ్, ఆర్ఐ వెంకటరెడ్డి, కోఆర్డినేటర్ రఘువంశీ, డీన్ గిరిలతో కలిసి ప్రారంభించి తిలకిస్తున్న డీఆర్‌డీఓ సైంటిస్ట్ జె.వినోద్‌కుమార్


వనస్థలిపురం: లయోల పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలో నమూనాలతో విద్యార్థులు


హస్తినాపురం: భవిష్య మాంటిస్సోరి స్కూల్‌లో విద్యార్థులు చేపట్టిన వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న పాఠశాల వ్యవస్థాపకుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమాదేవి తదితరులు


చంపాపేట: బైరామల్‌గూడలోని అన్వేషిణి గ్రామర్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ కేసాని విజయసింహా రెడ్డి

రూ.వంద కోట్ల ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

- నాటి ప్రభుత్వం స్థలం నేడు ప్రైవేటుగా ఎలా మారింది?
- జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి ధ్వజం


మాట్లాడుతున్న కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: గత కొన్నేళ్లుగా ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా కాపాడామని, నాడు ప్రభుత్వం స్థలం నేడు ప్రైవేటు స్థలంగా ఎలా మారిందో రెవెన్యూ అధికారులు, బీఆర్ఎస్ అధికార పార్టీ నేతలు ప్రజలకు చెప్పాలని మన్సూరాబాద్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహా రెడ్డి డిమాండ్ చేశారు. మన్సూరాబాద్‌లోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగోలు డివిజన్ మన్సూరాబాద్ గ్రామ సర్వే నంబర్.93లో 17.13 ఎకరాల ప్రభుత్వ స్థలముందని, ఇట్టి స్థలంలో సుమారు 4 ఎకరాలకు పైగా పేదలకు పట్టాలివ్వడంతో సాయిభవానీనగర్‌కాలనీగా ఏర్పడిందన్నారు. అనంతరం రాధాస్వామీ సత్సంగ్ సంస్థకు కొంత స్థలాన్ని కేటాయించారని, మిగిలిన మూడెకరాలకు పైగా స్థలాన్ని కొన్నేళ్లుగా కాపాడుకుంటూ వస్తున్నామన్నారు. ఇట్టి స్థలం ప్రభుత్వ స్థలమని రికార్డుల్లో ఉందని, నేడు కేవలం 20 గుంటలు మాత్రమే ప్రభుత్వ స్థలమని, మిగితాది ప్రైవేటు స్థలమంటూ రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు కబ్జాదారులతో కుమ్మక్కై తప్పుడు సర్వేలతో ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటుకు అప్పజెప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థలాన్ని కాపాడేందుకు గ్రామస్థులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎంజాల సురేష్, ఎంజాల జగన్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి


అధికారులతో మాట్లాడుతున్న డీసీ జయంత్

చాదర్‌ఘాట్: ఆస్తిపన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని మలక్‌పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జయంత్ తెలిపారు. మంగళవారం మలక్‌పేటలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ.. ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి వసూళ్లతో పాటు మొండికేస్తే ఆస్తులను జప్తు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నేటి వరకు పన్నులు చెల్లించని వారికి మార్చి నుంచి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. మార్చి చివరి వరకు దాదాపు రూ.30కోట్లు వసూళ్లకు టార్గెట్ పెట్టామన్నారు. ఈ సమావేశంలో ఎఎంసీలు, టీఐ, బీసీలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన ఓరుగంటి రవి గత కొన్ని రోజుల క్రితం పక్షవాతం రావడంతో కంటికి సంబంధించి సమస్య తలెత్తి బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి మంగళవారం బాధితుడి నివాసంలో రవిని కలిసి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పెద్దవూర సైదులు, కల్యాణ్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, జహంగీర్, అనుదీప్, విజయ్, మాచర్ల వరుణ్, రాంబాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


రవికి ఆర్థిక సాయం అందజేస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి

'నిబద్ధతతో చేసే సేవలతోనే గుర్తింపు'


అర్చకుడు ప్రసాద్ శర్మను సన్మానిస్తున్న దృశ్యం

చంపాపేట: నిబద్ధతతో చేసే సేవలతోనే ఉద్యోగికి పదవీ విరమణ అనంతరం కూడా సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుదని కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజనేయ స్వామి ఆలయ ఈఓ శ్రీనివాస శర్మ అన్నారు. ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ పదవీ విరమణ సందర్భంగా మంగళవారం ఆలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై ఆలయ సిబ్బందితో కలసి ప్రసాద్ శర్మ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ స్థలాన్ని ప్లాంట్ దాత రాజు వెగ్నేష ఫౌండేషన్ చైర్మన్ కోటీరాజు సతీమణి బాల సరస్వతితో కలసి పరిశీలించి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు ఈశ్వరమ్మయాదవ్, శ్రీనివాస్, మల్లేష్‌గౌడ్, చాతిరి అఖిల సాగర్, యాదిరెడ్డి, భక్తులు మధుసాగర్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన ఇళ్లను నిజమైన లబ్ధిదారులకు ఇప్పించండి


అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న లబ్ధిదారులు

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీలో నిర్మించిన జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్లను కబ్జాదారుల నుంచి నిజమైన లబ్ధిదారులకు ఇప్పించాలని లబ్ధిదారులు కోరారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ తిరుపతిరావుకు సోమవారం వారు వినతి పత్రం అందజేశారు. లబ్ధిదారులు శ్రీనివాస్‌యాదవ్, మేరాస్వామి, జోగు రమేశ్, స్వామినాథ్, రవికుమార్‌లు తమ ఇళ్లను కబ్జాచేసిన వారి నుంచి తమకు న్యాయం చేయాలన్నారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఫిబ్రవరి 2న హౌసింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులతో జీహెచ్ఎంసీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఫిబ్రవరి 16 వరకు కబ్జాదారులందరిని ఖాళీ చేయించి నిజమైన లబ్ధిదారులకు ఇళ్లను ఇప్పించాలని ఆదేశించారని, ఫిబ్రవరి 16న ఇళ్లు ఖాళీ చేయకపోతే 23న పోలీసు బందోబస్తుతో ఖాళీ చేయిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. వెంటనే కబ్జాదారుల నుంచి ఇళ్లను ఖాళీ చేయించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఫిర్యాదులో వారు పేర్కొన్నారు.

'ఆయుష్మాన్ భారత్'ను సద్వినియోగం చేసుకోవాలి

హయత్‌నగర్: ప్రతి పేద కుటుంబానికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కోరారు. మంగళవారం డివిజన్ వార్డు కార్యాలయంలో ఆయుష్మాన్ భారత్ నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 2018లో కేంద్రం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని రాష్ట్ర ప్రభుత్వ ఈ పథకాన్ని అమలు చేయకుండా అడ్డు పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో ఎట్టకేలకు ఈ పథకాన్ని అమలు చేసేందుకు అంగీకరించిందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు తమ పేర్లను నమోదు చేసుకుంటే రూ. 5 లక్షల వరకు ఉచితంగా వైద్య ఖర్చులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లప్ప, భాస్కర్, సత్యనారాయణ, శ్రీధర్‌గౌడ్, శ్రీకాంత్, ఎర్ర ప్రేమ్ పాల్గొన్నారు.

విద్యార్థులు మానవతా విలువలు పెంపొందించుకోవాలి


సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

నాగోలు: విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, తల్లిదండ్రులను గౌరవించడం, సమాజంలో మానవతా విలువలను పెంపొందించుకోవడం నేర్పించాలని సినీ హీరో సుమన్ అన్నారు. చంపాపేట నలంద గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలు ఎల్‌బీనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమ ంలో రిటైర్డ్ జడ్జి బి.మధుసూదన్, అబాకస్ గ్రూప్ ఎండీ శశాంక్ రెడ్డి, మిస్సెస్ యూనివర్సిటీ–2022 సృజనా, చైల్డ్ ఆర్టిస్ట్ సాయి హాన్సిక, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా తపస్వీ స్కూల్ వార్షికోత్సవం

వనస్థలిపురం: చింతలకుంటలోని తపస్వీ స్కూల్ వార్షికోత్సవం సోమవారం రాత్రి స్థానిక శక్తినగర్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ప్రముఖ జబర్దస్త్ కామెడీ షో యాక్టర్ కొమరక్క, పటాస్ ప్రవీణ్ టీం సభ్యులు వేడుకలో పాల్గొని అందరిని అలరించారు. ఈ సందర్భంగా కరాటే, అకాడమిక్స్‌లో నైపుణ్యత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ వైస్ ప్రెసిడెంట్ కాసం వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, మాధవరం నర్సింహారావు, పాఠశాల చైర్మన్ గౌరిగె ప్రదీప్‌కుమార్, డైరెక్టర్ అరకుల సత్యనారాయణ పాల్గొన్నారు.


వేడుకలో సాంస్కృతిక ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

క్రైం కార్నర్..

దొంగతనం నెపంతో మహిళపై దాడి

హస్తినాపురం: చెత్త ఏరుకునే మహిళలు దొంగతనానికి పాల్పడుతున్నారనే నెపంతో తీవ్రంగా గాయపర్చిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని సింగరేణి కాలనీకి చెందిన వర్ష సాలా(42), జానీ(35)లు ఇద్దరు మహిళలు మంగళవారం ఉదయం వనస్థలిపురంలోని భావనా యార్డ్స్ వద్ద చెత్త కాగితాలు ఏరుకుంటుండగా యార్డ్స్ నిర్వాహకుడు నాయుడు(22) దొంగతనానికి పాల్పడుతున్నారనే నెపంతో మహిళలపై దాడి చేసి గాయపర్చాడు. తీవ్రంగా గాయపడిన మహిళలు వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీకి యత్నం

- అప్రమత్తమవ్వడంతో ఆమె చేతిలోని సెల్ ఫోన్‌ను మాత్రమే లాక్కెళ్లిన దుండగులు

నాగోలు: డీమార్ట్‌కి వెళ్లి నడుచుకుంటూ వస్తున్న మహిళ మెడలో బంగారు గొలుసు బైక్‌పై వచ్చిన దుండగులు చోరీకి యత్నించిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... నాగోలు డివిజన్ బండ్లగూడ శ్రీనివాసనగర్‌కాలనీలో నివాసం ఉండే శ్వేత(26) మధ్యాహ్నం సమయంలో డిమార్ట్‌కి వెళ్లి షాపింగ్ చేసి తిరిగి నడుచుకుంటూ వెళ్తుండగా.. వెనుక నుంచి ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు దుండగలు శేతను కత్తితో బెదిరించి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు తెంచుకుని పారిపోయేందుకు ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన ఆ మహిళ గొలుసు గట్టిగా పట్టుకోగా నిందితులు గట్టిగా లాగడంతో గొలుసు తెగి కింద పడిపోయింది. హడావుడిలో నిందితులు బంగారు గొలుసును అక్కడే వదిలేసి శ్వేత చేతిలో ఉన్న సెల్‌ఫోన్‌ను లాక్కుని పారిపోయారు. ఈ మేరకు బాధితురాలి ఫిర్యాదుతో ఎల్‌బీనగర్ పోలీసులు దొంగల కోసం గాలిస్తున్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ అధికారులు

మలక్‌పేట: బేగంపేట ట్రాఫిక్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో మంగళవారం మూసారంబాగ్ శాలివాహననగర్‌లోని నోబుల్ హైస్కూల్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు పద్మావతి, కృష్ణ మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్, స్టాప్‌లైన్, రాంగ్ రూట్, ట్రిబల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ తదితర నియమాలు ఉల్లంఘించడం ద్వారా కలిగే నష్టాలు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

'క్రీడాకారులను ప్రోత్సహిస్తే సత్ఫలితాలు సాధిస్తారు'

సైదాబాద్: నిర్మాణాత్మక క్రీడల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహమిస్తే వారు సత్ఫలితాలు సాధిస్తారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పేర్కొన్నారు. ఖేలో భారత్‌లో భాగంగా సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 12న చంపాపేటలోని బాలజీ గార్డెన్స్‌లో నిర్వహించనున్న తెలంగాణ ఓపెన్ స్టేట్ లెవల్ మార్షల్ఆర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీల బ్రోచర్‌ను మంగళవారం ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో మలక్‌పేట బీజేపీ సీనియర్ నాయకుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, గోల్డ్ శ్రీనివాస్, రామకృష్ణ పాల్గొన్నారు.


బ్రోచర్‌ను ఆవిష్కరించిన డీకే అరుణ

'బీఆర్ఎస్ పాలనలో మహిళలకు రక్షణ లేదు'


ప్రీతి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాగ్యలక్ష్మి


హయత్‌నగర్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన..

మలక్‌పేట: బీఆర్ఎస్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని బీజేపీ మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సలీంనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి వైద్య విద్యార్థిని ప్రీతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నవీన్‌రెడ్డి, వై.సురేందర్, విజయకాంత్, కొప్పుల దినేష్, సంపత్, శశికాంత్, భరత్, సందీప్, ఉదయ్, అనిల్, పరశురామ్, వరప్రసాద్ ఉన్నారు.

దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో...

హయత్‌నగర్: మెడికో దారావత్ ప్రీతినాయక్ చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, ఆమె కుటంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం హయత్‌నగర్‌లో ప్రీతి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఐక్యవేదిక నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో నాయకులు పారంద స్వామి, ఏర్పుల నర్సింహ, ఎర్ర రవిందర్, పందిగోటి ఎల్లయ్య, సుక్క వెంకటేశ్, జెనిగె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హామీలన్నీ నీటిమీద రాతలే: రాణి రుద్రమ రెడ్డి


మాట్లాడుతున్న రాణి రుద్రమరెడ్డి

చంపాపేట: సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నీటిమీద రాతలే అని రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి ఆరోపించారు. మంగళవారం చంపాపేట డివిజన్ రాజిరెడ్డినగర్ కాలనీలో డివిజన్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగోస–బీజేపీ భరోసాలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్పొరేటర్ వంగా మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ... చంపాపేటలో అభివృద్ధి పనులకు తాను కౌన్సిల్ సమావేశంలో కొట్లాడి రూ.30 కోట్ల నిధులను మంజూరు చేయిస్తే ఆ పనులకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అడ్డు పడ్డారన్నారు. కార్యక్రమంలో కరుణసాగర్, శైలజ, స్వప్న, ప్రియ, శ్రీనివాస్, అంజి, సద్ది సందీప్‌రెడ్డి, సుంకరి రమేష్‌గౌడ్ ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి

మూసారంబాగ్‌లో...

మలక్‌పేట: తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం బీజేపీతోనే సాధ్యమవుతుందని మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. 'ప్రజాగోస–బీజేపీ భరోసా' కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి డివిజన్ పరిధిలోని సలీంనగర్ బంజారా కాలనీలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు ఆమె హాజరై మాట్లాడారు. శక్తికేంద్రం ఇన్‌చార్జిలు అనిల్, పరశురామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాశ్‌రెడ్డి, మలక్‌పేట కన్వీనర్ నవీన్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గౌర విజయకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పుల దినేష్, యాదగిరి సురేందర్, శశికాంత్, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న లింగాలహరిగౌడ్

గడ్డిఅన్నారంలో..

మూసారంబాగ్ డివిజన్ గడ్డిఅన్నారంలో శక్తికేంద్రం ఇన్‌చార్జి మడిగల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు యాదగిరిరెడ్డి, విజయ్‌కాంత్, వై.సురేందర్, జీవన్, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

'మలక్‌పేటలో మజ్లిస్ ఆగడాలు అడ్డుకుంటాం'

సైదాబాద్: మలక్‌పేట ఎమ్మెల్యే అండతో చెలరేగిపోతున్న మజ్లిస్ నాయకుల ఆగడాలను అడ్డుకుంటామని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్ అన్నారు. సైదాబాద్‌లో నిర్వహించిన స్ట్రీట్‌కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో బీజేపీ నాయకులు నవీన్, నాగరాజు, విష్ణు, వినయ్, ప్రతీక్ పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు


స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన బీఎన్‌రెడ్డి డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కాలనీలో పర్యటించి నిరుపయోగంగా ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలించారు. కోట్లాది నిధులతో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే స్విమ్మింగ్ పూల్ కాలనీవాసులకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కటికరెడ్డి అరవింద రెడ్డి, రాంబాబు, సుమంత్, మణికంఠ, కూర్మారావు, నాగరాజు, హన్మంతురావు ఉన్నారు.